క్లుప్తంగా

పేదలకు ఉచితంగా న్యాయ సేవలందిస్తాం



బాన్సువాడ: పేదలకు ఉచితంగా న్యాయ సేవలందిస్తామని సివిల్ కోర్టు జడ్జి టీఎస్పీ భార్గవి అన్నారు. శనివారం బాన్సువాడ కోర్టులో జాతీయ న్యాయ సేవా దినోత్సవం నిర్వహించారు. ప్రజలకు సత్వర న్యాయం కలిగేలా చూడాలని, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాజీ మార్గంతోనే కేసుల పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి, న్యాయవాదులు రమాకాంత్, భూషణ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఖలీల్, దత్తాత్రేయ, మొగులయ్య, కోర్టు సిబ్బంది శ్యాంసుందర్‌గౌడ్ ఉన్నారు.

అధికారులతోనే ప్రారంభించాలి



మాచారెడ్డి: పాల్వంచ మండలంలోని పోతారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రేషన్ దుకాణాన్ని ప్రారంభించడం సిగ్గు చేటని బీజేపీ బీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తోట బాల్‌రాజు ఆరోపించారు. పాల్వంచలో శనివారం విలేకరులతో మాట్లాడారు. తహసీల్దార్ పక్కన ఉండగా కాంగ్రెస్ నాయకులు దుకాణాన్ని ప్రారంభించడం తగదని అన్నారు. కార్యక్రమంలో పోసు అనిల్, నరసింహచారి, పొన్నాల వెంకట్ రెడ్డి, ఆర్ శ్రీనివాసచారి, ఎస్ నరేశ్, చెరుకూరి సత్యం ఉన్నారు.

బాధితురాలికి పరామర్శ



ఎల్లారెడ్డి: అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఎల్లారెడ్డి మండలం దేవునిపల్లికి చెందిన రాధను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం పరామర్శించారు. ఆస్పత్రి ఎండీతో మాట్లాడి బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

బేడ బుడగ జంగం కులస్తులను గుర్తించాలి



బీబీపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రిజర్వేషన్‌లో బేడ బుడగ జంగాల వారిని గుర్తించాలని జిల్లా అధ్యక్షుడు ఉబ్బి సాయిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బేడ బుడగ జంగం సభ్యులు నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సమగ్ర సర్వేలో బేడ బుడగ సభ్యులను ప్రత్యేకంగా గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అనంతరం కాలనీలో సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో పర్శరాం, పోచయ్య, ముత్తయ్య, నర్సింలు,శ్రీను, లింబాద్రి, మల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో తీవ్రమవుతున్న కోతుల బెడద

లింగంపేట: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కోతుల బెడద తీవ్రమవుతోందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో కోతుల సంఖ్య పెరగడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. చిన్నారులు,మహిళలు, వృద్ధుల వెంట పడుతూ దాడి చేస్తున్నాయి. శనివారం లింగంపేటకు చెందిన బేస్త అంజయ్యతో పాటు కుటుంబ సభ్యులు నలుగురిపై కోతులు దాడి చేశాయి. కోతుల నుంచి తమను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బోరు ప్రారంభం



సదాశివనగర్: మండలంలోని తిమ్మోజివాడి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు మంజూరు చేసిన నిధులతో వేసిన బోరును కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ అశోక్ రావు శనివారం ప్రారంభించారు. తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

తాడ్వాయి:మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో చిన్నపిల్లలకు ఆదివారం ఉచిత వైద్యం శిబిరం నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కమ్మరి రాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిబిరం ఉదయం 10 నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



సదాశివనగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



బీబీపేటలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు



ఎల్లారెడ్డిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో

గ్రామల్లో కొనసాగుతున్న సమగ్ర సర్వే

జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. శనివారం ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి తిరుగుతూ సర్వే వివరాలు సేకరించారు. ప్రొఫార్మలో ఉన్న ప్రకారం వివరాలను నమోదు చేసుకున్నారు. పలుచోట్ల మిగిలిపోయిన ఇళ్లను గుర్తించారు. సదాశివనగర్‌లో సమగ్ర సర్వే పనితీరును అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివరాల నమోదు పక్కాగా చేపట్టాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. పలు గ్రామాల్లో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పర్యవేక్షించారు. – సాక్షి నెట్‌వర్క్



నాగిరెడ్డిపేటలో..



బాన్సువాడలో మున్సిపల్ చైర్మన్



మద్నూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్



నస్రుల్లాబాద్‌లో..



నిజాంసాగర్: బంజపల్లిలో..



బాన్సువాడ మండలం బోర్లంలో..



తాడ్వాయి మండలం ఎండ్రియాల్‌లో..



గాంధారి మండలంలో..



లింగంపేట: ముస్తాపూర్‌లో..



దోమకొండలో..



రాజంపేటలో..



చిన్నమల్లారెడ్డిలో..



జుక్కల్‌లో..

ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



తాడ్వాయి: దేమికలాన్‌లో ఓటరు లిస్టును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



బ్రాహ్మణపల్లిలో..

- అదనపు కలెక్టర్ విక్టర్
- గ్రామాల్లో ఓటు నమోదు కార్యక్రమాల పరిశీలన

తాడ్వాయి/ పిట్లం/ పెద్దకొడప్‌గల్/ నిజాంసాగర్: ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. తాడ్వాయి మండలంలోని దేమికలాన్, కన్కల్ గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. సిబ్బందితో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ రహిమొద్దీన్, అధికారులు, గ్రామపెద్దలు ఉన్నారు.

పిట్లం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ వేణుగోపాల్ పేర్కొన్నారు. పోలింగ్ బూత్‌లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బీఎల్‌వోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు లిస్టు కార్యక్రమాన్ని తహసీల్దార్ దశరథ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ అంజయ్య, బీఎల్‌వో తదితరులు పాల్గొన్నారు. నిజాంసాగర్ మండలంలోని వెల్గనూర్, బ్రాహ్మణపల్లి, ఆరేడ్, అచ్చంపేట గ్రామాల్లో ఓటు హక్కు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని తహసీల్దార్ భిక్షపతి పరిశీలించారు. ఆయన వెంట బీఎల్‌వో గాండ్ల విజయలక్ష్మి, బండారి వెంకటేశ్, నరేందర్, దస్తయ్య, సాయిబాబా, నాగభూషణం తదితరులు ఉన్నారు.

పద్య కవికి సన్మానం



లింగంపేట: మండలంలోని కొర్పోల్ గ్రామానికి చెందిన పద్య కవి గాండ్ల నర్సింలును శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. భారత కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం సంయుక్తంగా నిర్వహించిన ప్రజాకవి కాళోజీ స్మారక జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో గాండ్ల నర్సింలును శాలువా, ప్రశంసాపత్రంతో సత్కరించారు. నర్సింలు 'అత్యాశ మనిషిని నాశనం చేస్తుంది' అనే పద్యాన్ని రచించి చదివి వినిపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింలును ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రేమ్‌రాజ్, సురేశ్‌కుమార్, నరేందర్ రెడ్డి, చిత్తరంజన్‌దాస్, వెంకటస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుల్లెల గోపిచంద్‌కు..



కామారెడ్డి టౌన్: తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపిచంద్‌ను కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిట్టు వేణుగోపాల్‌రావు, సందీప్‌గౌడ్ శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. జిల్లా అసోసియేషన్‌కు రాష్ట్ర అసోసియేషన్‌లో గుర్తింపు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

పరిశోధన సదస్సులో సౌత్ క్యాంపస్ అధ్యాపకులు



భిక్కనూరు: హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో నిర్వహించిన పరిశోధన సదస్సులో తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు శనివారం పాల్గొన్నారు. రానున్న రోజుల్లో నూతన పరిశోధన అంశాలు భారతీయ విలువలు, పురాతన కాలం నుంచి ప్రస్తుత కాలం వరకు చేపట్టిన పలు అంశాలపై సదస్సులో చర్చించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రతిజ్ఞ, నారాయణ, వైశాలి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహం తనిఖీ



సదాశివనగర్: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని మండల ప్రత్యేకాధికారి చందర్ నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, తహసీల్దార్ గంగాసాగర్, ఏపీఎం రాజిరెడ్డి, వార్డెన్ నవీన్ తదితరులు ఉన్నారు.

శ్రీసత్యసాయి మందిరంలో భజనలు

కామారెడ్డి అర్బన్: అయ్యప్పనగర్‌లోని సత్యసాయి మందిరంలో శ్రీసత్యసాయి 99వ జయంతి సందర్భంగా శనివారం సాయంత్రం నుంచి ఆదివారం సాయంత్రం 6గంటల వరకు అఖండ భజన కార్యక్రమం నిర్వహించినట్లు సత్యసాయి ఆధ్మాతిక సేవా విభాగం తెలిపింది. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని విభాగం సభ్యులు కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నాగిరెడ్డిపేట: మండలంలోని జప్తిజాన్కంపల్లిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ కులసంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ



యంత్రానికి పూజ చేస్తున్న షబ్బీర్‌అలీ

భిక్కనూరు: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని జాలి పట్టె యంత్రాలను, టార్పలిన్లను కొనుగోలు కేంద్రాలకు అందజేశారు. ఈ సందర్భంగా జాలి యంత్రానికి ఆయన పూజలు చేసి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, బీంరెడ్డి, బల్యాల సుదర్శన్, రాజు, గంగళ్ల భూమయ్య, బల్యాల రేఖ, గాలిరెడ్డి, మైపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నీల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న షబ్బీర్‌అలీ

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ శనివారం పంపిణీ చేశారు. ఆపదలో వైద్యం చేయించుకోలేని వారికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'సమగ్ర కుల గణన సర్వేను బహిష్కరిస్తున్నాం'



మాట్లాడుతున్న తాన్‌సింగ్ నాయక్

కామారెడ్డి టౌన్: లబానా కులాన్ని బీసీ కులగణనలో చేర్చకపోవడంపై సర్వే జాబితాలో తమ కోడ్ లేనందున జిల్లాలో చేపడుతున్న సమగ్ర కుల గణన సర్వేను బహిష్కరిస్తున్నట్లు లబానా సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు తాన్‌సింగ్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కులగణనలో తమ కులం గుర్తింపు కోసం ఆప్షన్ ఇవ్వాలని ఈ నెల 5న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. చీఫ్ సెక్రటరీలకు మెయిల్ ద్వారా కోరామన్నారు. 1977లో తాము బీసీ నుంచి ఎస్టీ జాబితాలో చేరామని, ఇప్పుడు మధుర లంబాడీ జాబితాలో చేరిస్తే ఒప్పుకోమన్నారు. తమ లబానా కుల ఆప్షన్ వచ్చే వరకు కుల గణన సర్వేకు సహకరించేది లేదన్నారు. సమావేశంలో నాయకులు అమర్ సింగ్ నాయక్, రతీరాం నాయక్, జగదీశ్ నాయక్, దోశత్రం, రఘురాం, జోర్ సింగ్, సూర్య బాయి, సుశీల, మున్నీబాయి, సీతాబాయి, పార్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వికాస పరిషత్ అధ్యక్షుడిగా అర్జున్‌రావు



ప్రమాణస్వీకారం చేస్తున్న బ్రాహ్మణ వికాస పరిషత్ కార్యవర్గం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి బ్రాహ్మణ వికాస పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం సిరిసిల్లరోడ్డులోని త్రిశక్తి ఆలయ ప్రాంగణంలోని బ్రాహ్మణభవన్‌లో జరిగింది. అనంతరం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా చేపూరి అర్జున్‌రావు, ఉపాధ్యక్షులుగా భోజన్నగారి సుధాకరశర్మ, బొందుగులపాటి సంజీవరావు, తిగుళ్ల వేణుగోపాల్‌శర్మ, శివరంజని, ప్రధాన కార్యదర్శిగా జనగామ రాంమోహన్, సంయుక్త కార్యదర్శులుగా దోమకొండ కృష్ణమూర్తి శర్మ, కులకర్ణి చక్రధర్, గోపయ్యగారి చైతన్య, చల్లా అనురాధ, కోశాధికారిగా అమ్మన్నగారి నాగచందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాయరావు మనోహర్‌రావు, కుండె రాజేశ్వరరావు, ఏనుగుపల్లి అనంతరావు వ్యవహరించారు.

చేప పిల్లల పంపిణీతో మత్స్యకారులకు లబ్ధి



చేప పిల్లలను విడుదల చేస్తున్న సత్యనారాయణ

బాన్సువాడ: ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న చేప పిల్లలతో మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. శనివారం బీర్కూర్ భజన్ చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా వంద శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘు, కమలాకర్‌రెడ్డి, యామ రాములు, నాగరాజు, నర్రా సాయిలు, పోతుల వెంకటేశం, మొగులయ్య, సాయిలు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పిట్లం: మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యుల సమక్షంలో శనివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ పిట్లం ప్రఖండ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగరాజు, ఉపాధ్యక్షుడిగా సాయిబాబా, కార్యదర్శిగా కృష్ణ వంశీ, సహకార కార్యదర్శిగా విక్రమ్, బజరంగ్‌దళ్ సంయోజక్‌గా మంచి రంజిత్, సహ సంయోజక్‌గా బత్తిని పవన్, గోరక్షక్‌గా రాకేశ్, సహ గోరక్షక్‌గా వినయ్‌కుమార్, బాలోపాసన్ ప్రముఖ్‌గా చరణ్, కరుణాకర్, విద్యార్థి ప్రముఖ్‌గా కృష్ణప్రసాద్, వినయ్, సేవా ప్రముఖ్‌గా లక్ష్మణ్, రాకేశ్ ఎన్నికైయ్యారు.

కాంగ్రెస్ మహిళా కమిటీ..



తాడ్వాయి: మండలంలోని సంగోజివాడిలో కాంగ్రెస్ పార్టీ మహిళ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షురాలు అరుణ, బాలంబాయి, మమత, వెంకట్‌రెడ్డి, గైని శివాజీ, అఖిల్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి



పెద్దకొడప్‌గల్/ పిట్లం: పెద్దకొడప్‌గల్ మండలంలోని బేగంపూర్ తండా, వడ్లం గ్రామాల్లో పశువులకు శనివారం ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యులు మణికుమార్ తెలిపారు. పశువుల పెంపకందారులు ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సురేశ్, గౌస్, పశువుల పెంపకందారులు పాల్గొన్నారు. పిట్లం మండలం బ్రాహ్మణపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి సంతోష్ పేర్కొన్నారు. అనంతరం టీకాల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గోపాలమిత్ర అహ్మద్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



సాక్షి నెట్‌వర్క్: జిల్లాలోని పలు ఆలయాల్లో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవునిపల్లిలోని హనుమాన్ ఆలయం, ఇల్చిపూర్ శివారులోని సరస్వతీ మాత ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలతో పాటు ఆకాశ దీపోత్సవం చేపట్టారు. మద్నూర్ మండల కేంద్రం నుంచి సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయం వరకు భక్తులు పాదయాత్ర చేపట్టారు. కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం ముగింపు వరకు



మండల కేంద్రంలోని అన్ని ఆలయాలకు పాదయాత్ర నిర్వహిస్తామని భక్తులు తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ శివారులో ఉన్న త్రిలింగేశ్వరాలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తల్లిదండ్రులతోపాటు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. తాడ్వాయిలోని హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని బగలాముఖీ అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా గోపాష్టమి వేడుకలు

కామారెడ్డి అర్బన్/ కామారెడ్డి రూరల్/ ఎల్లారెడ్డిరూరల్/ రామారెడ్డి: గోపాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ సభ్యులు కామారెడ్డి పట్టణంలోని రాంమందిర్ వద్ద గోపూజ ఉత్సవం నిర్వహించారు. కార్తీక పాడ్యమి నుంచి సప్తమి వరకు గోవర్ధన పర్వతానికి శ్రీకృష్ణుడు, గోరక్షకులు గోపూజ చేశారని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు నిత్యానందం అన్నారు. ఉగ్రవాయి శివారులోని శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిరంలో గోపాష్టమిని పురస్కరించుకుని శ్రీ కృష్ణ సాయి గోశాలలో గోమాతను భక్తులు పూజించారు. ఎల్లారెడ్డిలో గోపాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గోపాష్టమిని పురస్కరించుకుని బజరంగ్‌దళ్ నాయకులు పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో ఆవు, దూడలకు ప్రత్యేక పూజలు చేశారు. రామారెడ్డిలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో విశ్వహింద్ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ గోవులకు పూజలు చేపట్టారు.

